జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
ఆదివారం 5, ఏప్రిల్, 2026 | 11 పేజీలు



# ఏప్రిల్ 6 నుండి 11 వరకు ప్రజా పాలన

- ప్రగతి ప్రణాళిక లో ఆరోగ్య వారోత్సవాలు
- జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి;** జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష, ఐ.ఏ.ఎస్. గారి ఆధ్వర్యంలో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య, వైద్య ఓ కుటుంబ సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు పెదపల్లి జిల్లాలో ఆరోగ్య వారోత్సవం నిర్వహించబడుతుంది అని జిల్లా కలెక్టర్ గారు అన్నారు. "సమగ్ర ఆరోగ్యం విజ్ఞానంతో ముందుకు" అనే థీమ్ తో నిర్వహిస్తాం అని అన్నారు.ఈ వారోత్సవం లో 6 ఏప్రిల్ నాడు ఫుడ్

# పారాక్వాట్ నిషేధం ఉన్నా.. విక్రయాలు జోరు..




**కరీంనగర్ క్రైం,ఏప్రిల్ 04,ప్రజాజ్యోతి:** ప్రభుత్వం నిషేధించినప్పటికీ అత్యంత ప్రమాదకర గడ్డి మందు పారా క్వాట్ జిల్లాలో యథేచ్ఛగా అమ్ముడవుతోంది,రాష్ట్రంలో ఈ గడ్డి మందు 60 రోజుల నిషేదం కాగితాలకే పరిమితమం అయ్యిందా..నిబంధనలు పక్కనపెట్టి ఫర్టిలైజర్ దుకాణాల్లో ఈ విష మందు బహిరంగంగా విక్రయించడం ఆందోళనకలిగిస్తోంది, సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

- పారాక్వాట్ నిషేధం ఉన్నా.. విక్రయాలు జోరు
- రాష్ట్రంలో 60 రోజుల నిషేధం...కాగితాలకే పరిమితం
- జూబ్లీనగర్ చిన్నారుల హత్యకు నిషేధిత విషం?
- నిషేధిత మందు అమ్మింది ఎవరు?



**జూబ్లీనగర్ చిన్నారుల హత్యకు నిషేధిత విషం?**

కరీంనగర్ రూరల్ మండలం జూబ్లీనగర్‌లో జరిగిన కవల చిన్నారుల దారుణ హత్యకు వాడిన విషం అది నిషేధిత "పారా క్వాట్" అయి ఉండొచ్చని

2లో..



**వేములవాడ,ఏప్రిల్,4:ప్రజాజ్యోతి** శనివారం రోజున చందుర్తి పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈసందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదవుతున్న కేసుల వివరాలు, రికార్డులను సమగ్రంగా పరిశీలించారు.

కేసుల దర్యాప్తులో ఎటువంటి అలసత్వం ప్రదర్శించకుండా, పెం డింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి, చట్టపరంగా నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, డయల్ 100 కాల్స్‌కు వెంటనే స్పందిస్తూ సంఘటనా స్థలానికి త్వరితగతి న చేరుకోవాలని బ్లూ కోల్ట్, పెట్రో లింగ్ వాహన సిబ్బందిని ఆదేశిం చారు. పెట్రోలింగ్ సమయంలో రౌ డీ షీటర్లపై నిఘా ఉంచాలని పేర్కొన్నారు.

## చందుర్తి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బిగితే.ఐపీఎస్



- హౌస్‌లిస్టింగ్ బ్లాక్‌లకు ఫిజికల్
- వెరిఫికేషన్ తప్పనిసరి
- గ్రామ స్థాయిలో ల్యాండ్ మార్క్‌లను స్పష్టంగా నమోదు చేయాలి
- కొత్తపల్లి, దుబ్బపల్లి, చిన్నకల్వల గ్రామాలలో పర్యటించిన జిల్లా కలెక్టర్

2 లో..

**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 04 ప్రజా జ్యోతి;** జిల్లాలో జరుగుతున్న జనగణన కార్యక్రమాన్ని కచ్చితత్వంతో, సమగ్రంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామం, సుల్తానాబాద్ మండలంలోని దుబ్బపల్లి, చిన్నకల్వల గ్రామాలలో జరుగుతున్న జనగణన ప్రక్రియను పరిశీలించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ..

## జిల్లాలో జరుగుతున్న జనగణన కార్యక్రమాన్ని కచ్చితత్వంతో పూర్తి చేయాలి

# పారాక్వాట్ నిషేధం ఉన్నా.. విక్రయాలు జోరు..

మొదటి పేజీ తరువాయి

అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకవేళ అదే నిజమైతే,ఇలాంటి ప్రమాదకరమైన నిషేధిత మందు అతనికి ఎలా దొరికింది?ఎవరు సరఫరా చేశారు? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ఈ ఘటనపై అధికారులు దర్యాప్తు చేయాలని.నిషేధిత మందు వినియోగం నిజమైతే,బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు,

**గడ్డిని తుడిచేస్తుంది...**

వ్యవసాయ భూముల్లో గడ్డిని పూర్తిగా తొలగించేందుకు రైతులు ఎక్కువగా పారా క్వాట్‌ను ఉపయోగిస్తున్నారు.ఒకసారి పిచికారీ చేస్తే గడ్డి పూర్తిగా చచ్చిపోవడం,మళ్లీ మొలకెత్తేందుకు ఎక్కువ సమయం పడటం వల్ల దీనిపై రైతులు ఆధారపడుతున్నారు.ముఖ్యంగా వేసవి కాలంలో దీని వినియోగం పెరిగినట్లు తెలుస్తోంది.

**అత్యంత విషపూరితం...తాగితే క్షణాల్లో మృతి..**

నిపుణుల ప్రకారం పారా క్వాట్ అత్యంత ప్రమాదకరమైన రసాయనం.ఇది శరీరంలోకి వెళ్లిన వెంటనే జీర్ణవ్యవస్థ,మూత్రపిండాలు, కాలేయంపై తీవ్ర ప్రభావం చూపి గంటల వ్యవధిలోనే ప్రాణాలను హరించే ప్రమాదం ఉంది. అప్పుల బాధలు, కుటుంబ సమస్యలతో ఇప్పటికే పలువురు రైతులు ఈ మందు తాగి ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు ఉన్నాయి. పిచికారీ చేసిన గడ్డిని తిన్న పశువులు కూడా మృత్యువాత పడుతున్నాయి.

**60 రోజుల నిషేధం... కాగితాలకే పరిమితమా?**

పారాక్వాట్ డైక్లోరైడ్ ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఈ యసంగిలో 60 రోజులపాటు పూర్తి నిషేధం విధించింది.ఈ మేరకు ప్రత్యేక జీవో కూడా జారీ చేసి,ఎక్కడా విక్రయం జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించింది.

**అధికారుల మౌనం...వ్యాపారుల ధైర్యం..**

ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికీ జిల్లాలో అనేక ఫర్టిలైజర్ దుకాణాల్లో ఈ నిషేధిత మందు అందుబాటులో ఉండటం విమర్శలకు దారి తీస్తోంది.లాభాల కోసమే వ్యాపారులు నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.నిరంతర తనిఖీలు లేకపోవడంతో ఈ విష వ్యాపారం అడ్డుకట్ట లేకుండా కొనసాగుతోంది.

# జిల్లాలో జరుగుతున్న జనగణన కార్యక్రమాన్ని కచ్చితత్వంతో పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి

హౌస్ లిస్టింగ్ బ్లాక్‌లకు సంబంధించి ఫిజికల్ వెరిఫికేషన్‌ను తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. గ్రామ స్థాయిలో ల్యాండ్‌మార్క్‌లు, పాఠశాలలు, దేవాలయాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు తదితర గుర్తులను బ్లాక్ వారీగా స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు.హౌస్ లిస్టింగ్ బ్లాక్‌కు సంబంధించిన వివరాలు ఖచ్చితమైన సమాచారంతో సిద్ధం చేసి సమర్పించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసిల్దార్లు రాజయ్య, బషిరుద్దీన్, ఎంపీడీవో దివ్యదర్శన్ రావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రరథోత్సవంలో భక్తిరస ప్రవాహం

**ఇల్లందకుంటలో వైభవంగా శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు**

**ఇల్లందకుంట, ఏప్రిల్ 4 (ప్రజాజ్యోతి):** అపార భక్తిశ్రద్ధల మధ్య ఇల్లందకుంటలో నిర్వహిస్తున్న శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు రోజురోజుకూ ఉత్సాహభరితంగా కొనసాగుతున్నాయి. శనివారం జరిగిన చంద్రరథోత్సవం భక్తజనాల సందడి మధ్య ఘనంగా జరిగింది.



చంద్రుని కాంతిలో అలంకరించబడిన రథంపై స్వామివారు కొలువుదీరి భక్తులకు దర్శనమిచ్చారు.ఈ వేడుకలకు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ, "శ్రీరాముడు కదలాడిన పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధిగాంచిన ఇల్లందకుంటలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఆలయ పాలకవర్గం, అధికారులు ఎంతో శ్రద్ధతో నిర్వహిస్తున్నందుకు అభినందనలు," అని తెలిపారు.ఇక శ్రీరాముడి దివ్య ఆశీస్సులతో హుజూరాబాద్ ప్రాంతం సుభిక్షంగా, శాంతియుతంగా అభివృద్ధి చెందాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు. చంద్రరథోత్సవాన్ని తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మున్సిపల్ చైర్మన్ సుహాసిని, ఆలయ చైర్మన్ రామారావు, ఆలయ ఈఓ సుధాకర్, డైరెక్టర్లు, ఇల్లందకుంట మరియు జమ్మికుంట

# ఏప్రిల్ 6 నుండి 11 వరకు ప్రజా పాలన

మొదటి పేజీ తరువాయి

సెప్టే డే లో భాగంగా ఉదయం 7 గంటలకు ఈట్ రైట్ వాక్ థాన్ నిర్వహణ – ఐ టి ఐ నుండి జిల్లా ఆసుపత్రి వరకు, మధ్యాహ్నం 3 గంటల నుండి సమగ్ర జిల్లా అధికారుల కార్యాలయ సముదాయ భవనము పెద్దపల్లి ఆవరణలో ఫుడ్ రిజిస్ట్రేషన్ మేళా, హాస్టల్ లో ఉండే ఫుడ్ హ్యాండ్లర్స్ కి ట్రెనింగ్ మరియు హోటళ్ల తనిఖీలు నిర్వహణ ఉంటుంది

7 ఏప్రిల్ నాడు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం, ఇందులోఆరోగ్య అవగాహన కార్యక్రమాల నిర్వహణ, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి రామగుండం లో క్రిటికల్ కేర్ బ్లాక్ మరియు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సి ఆర్మ్ ను ప్రారంభం చేయడం జరుగుతుంది.8 ఏప్రిల్ నాడు సురక్షిత మాతృ దినోత్సవం లో భాగంగా గర్భిణీ స్త్రీల ఆరోగ్య శిబిరాలు, పోషకాహార అవగాహన, గ్రామీణ ఆరోగ్య ఏ పోషకాహార దినోత్సవం నిర్వహించ బడును.

**9 ఏప్రిల్ నాడు ఎయిడ్స్ అవగాహన దినోత్సవం అనగా**

ఎచ్ ఐ వి పరీక్షలు, ట్రాన్స్‌జెండర్ క్లినిక్‌లో ప్రత్యేక శిబిరాలు, విద్యార్థుల కోసం వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు.10 ఏప్రిల్ నాడు ఆయుష్ దినోత్సవం లో భాగంగా యోగా ప్రదర్శనలు, ఆయుష్ మెగా మెడికల్ క్యాంపులు, కొత్త కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంల భవనాల ప్రారంభోత్సవం చేయడం జరుగుతుంది అని అన్నారు.11 ఏప్రిల్ నాడు డ్రగ్స్ నియంత్రణ దినోత్సవం అంటేమత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన, అడిక్షన్ చికిత్సా ఫెసిలిటీ ప్రారంభం, విద్యార్థుల కోసం వ్యాసరచన పోటీలు నిర్వహణ మరియు ఇతర ప్రత్యేక కార్యక్రమాలు అనగా కొత్తగా నిర్మించిన సబ్ సెంటర్ల ప్రారంభం, 10 కొత్త సబ్ సెంటర్లకు ఫౌండేషన్ స్టోన్ వేయడం మరియు

ఆరోగ్య కేంద్రాలలో శుభ్రత, పారిశుధ్యం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు.జిల్లా కలెక్టర్ గారు అన్ని అధికారులను సమన్వయంతో, సమయపాలనతో, ప్రజల భాగస్వామ్యంతో ఈ ఆరోగ్య వారోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రజలకుఆరోగ్య వారోత్సవంలో ప్రతి ఒక్కరూ పాల్గొని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకోవాలి అని, ఈ ఆరోగ్య వారోత్సవ కార్యక్రమంలను వినియోగించు కోవాలి అని కోరారు.

# రామ నామస్మరణతో మార్మోగిన అపర భద్రాద్రి

**ఇల్లందకుంట, ఏప్రిల్ 4 (ప్రజాజ్యోతి):** అపర భద్రాద్రి ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం అత్యంత ప్రధాన ఘట్టమైన చంద్ర రథోత్సవం వైభవంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా కోదండ రాముడు చంద్ర రథంపై కొలువుదీరి భక్తులకు దర్శనమిచ్చి ఆలయ ప్రాంగణం అంతా రామ నామస్మరణతో మార్మోగింది.

సాయంత్రం ఆలయ అర్చకులు ఉత్సవమూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి, వేదమంత్రాల మధ్య చంద్ర రథంపై ప్రతిష్ఠించారు. రాత్రి నుంచే వేలాది మంది భక్తులు గంటల తరబడి క్యూ లైన్లలో నిలుచొని స్వామివారి దర్శనం చేసుకున్నారు.

ఈ సందర్భంగా మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రణవ్ ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు.



భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థానం ఆధ్వర్యంలో మంచినీటి సదుపాయం, చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. పార్కింగ్ నుండి క్యూ లైన్ల వరకు సౌకర్యంగా ఉండేలా ప్రత్యేక చర్యలు చేపట్టారు. శనివారం సాయంత్రం ఐదు గంటలకు వేలాది భక్తుల జయజయధ్వానాల మధ్య మాడవీధుల గుండా స్వామివారి రథాన్ని భక్తులు స్వయంగా లాగుతూ ఆలయం ముందు వరకు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా భక్తి పారవశ్యం ఉట్టిపడింది.రథోత్సవ ఏర్పాట్లను ఆలయ ఈవో కందుల సుధాకర్, దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు, ఆలయ కమిటీ పర్యవేక్షించారు.

**ఏసిపి ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు**

భక్తుల రద్దీ దృష్ట్యా హుజూరాబాద్ ఏసిపి మాధవి పర్యవేక్షణలో జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ, ఇల్లందకుంట ఎస్సై క్రాంతికుమార్ ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్, భద్రతపై ప్రత్యేక చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రజా సమస్యలకు పరిష్కారమే లక్ష్యం

**- తెర్లుమద్ది గ్రామంలో "ప్రజా బాట" కార్యక్రమం విజయవంతం**

**ముస్తాబాద్, ఏప్రిల్ 4 ( ప్రజా జ్యోతి ):** రాజన్న సిరిసిల్లా జిల్లా ముస్తాబాద్ మండలంలోని తెర్లుమద్ది గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా "ప్రజా బాట" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ బైతి దుర్గమ్మ ఆధ్వర్యంలో జరిగింది.

ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, రైతులకు నాణ్యమైన మరియు నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు శాఖ కట్టుబడి ఉందని తెలిపారు. గ్రామ స్థాయిలోనే విద్యుత్ సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో శాఖ అధికారులు, సిబ్బంది, గ్రామ కార్యదర్శి సౌజన్య, వార్డు సభ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. అలాగే పెద్ద సంఖ్యలో రైతులు హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

రైతులు తెలిపిన సమస్యలను అధికారులు నమోదు చేసుకొని, వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల



సమస్యలకు దగ్గరగా వెళ్లి పరిష్కారం చూపడం ముఖ్య ఉద్దేశమని అధికారులు తెలిపారు.

# సురక్షిత సమాజంకోసం..

**- సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలి:ప్రభుత్వ విప్**

**- ఒక్క సీసీ కెమెరా 100 పోలీసులతో సమానం.**

**- నేరాల నియంత్రణలో,కేసుల చేదనలో సీసీ కెమెరాల పాత్ర కీలకం**

**వేములవాడ,ఏప్రిల్,4:ప్రజాజ్యోతి**

సమాజ భద్రత కోసం సీసీ కెమె రాల ఏర్పాటు అత్యంత అవసర మని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.నేరాల నియం త్రణ లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషి స్తాయని,ఒక్క సీసీ కెమే రా100 మంది పోలీసులతో సమానంగా పనిచేస్తుందనిఅన్నారు

రుద్రంగి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన 24 సీసీ కెమెరా లను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తో కలిసి ప్రభుత్వ విప్ ఆది శ్రీని వాస్ ప్రారంభించారు

ఈసందర్భంగా సీసీ కెమెరాల ఏ ర్పాటుకు ముందుకు వచ్చి 24 కెమెరాలు ఏర్పాటు చేసిన మా ర్గం గోపిని జిల్లాఎస్పీ,ప్రభుత్వ వి ప్ అభినందించారు.

అనంతరం ప్రభుత్వ విప్ మాట్లా డుతూ గతంతో పోల్చితే ప్రస్తు తం పోలీసింగ్‌లో విప్లవాత్మక మా ర్పులువచ్చాయన్నారు .ఆధునిక సాంకే తిక పరిజ్ఞానాన్ని వినియో గిస్తూపోలీసు శాఖనేరాల నియం త్రణ లో ముందుకు సాగుతోంద న్నారు నేరాలను ముందుగానే నివారించడంతో పాటు,కేసుల చేదనలో కూడా సీసీ కెమెరాలు ఎంతో సహాయ పడతాయన్నా రు.ప్రజలువ్యా పారస్తులు, ప్రజాప్ర తినిధులు స్వచ్ఛందంగా ముం దుకు వచ్చి తమ పరిసరాల్లో సీ సీ కెమెరాలను ఏర్పాటు చేయాల ని ఆయన పిలుపు నిచ్చారు.



ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లా డుతూ...సీసీ కెమెరాలు నేరాల ను అరికట్టడమే కాకుండా, జరిగి న ఘటనలపై వేగంగా దర్యాప్తు చేయడంలో కూడా ఎంతో ఉప యోగపడుతున్నా యన్నారు .ప్రజల సహకారంతో ప్రతి గ్రామం, ప్రతి వీధిలో సీసీ కెమెరాల ఏర్పా టు జరిగితే సమాజం మరింత సురక్షితంగా మారుతుందని అ న్నారుమండల ప్రజల,ప్రయాణికుల సౌకర్యార్థం రుద్రంగి మండల కేం ద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బస్ స్టాండ్‌ను ప్రారంభిం చారు. ఈబస్ స్టాండ్ ప్రారంభంతో మండలంలోని ప్రజలకు రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడ నున్నాయ ని,గ్రామీణ ప్రాంతాల నుంచి పట్ట ణాలకు వెళ్లే ప్రయాణి కులకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు.

ప్రయాణికులు,ముఖ్యంగా మహి ళలు సురక్షితంగా ప్రయాణం చే సేందుకు పోలీస్ శాఖ సమర్థ వం తమైన రక్షణా చర్యలు తీసుకుం టుందని పేర్కొన్నారు.

ఈకార్యక్రమంలో డిఎస్పీ శ్రీనివా స్, సి.ఐ వెంకటేశ్వర్లు,తహసీల్దార్ పుష్పలత, ఎంపీడీఓనటరాజ్ఎస్ ఐ లుమోతిలాల్ ,రమేష్ ,సర్పంచ్ నారాయణ, ఉపసర్పంచ్ అభిలాష్,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్, కాంగ్రెస్ వల్లే హుజురాబాద్ లో డంపింగ్ యార్డ్

**- డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదు**

**- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్**

**హుజురాబాద్, ఏప్రిల్ 04, ప్రజా జ్యోతి :**

గత ప్రభుత్వం ప్రతిపాదిస్తే ప్రస్తుత ప్రభుత్వం హుజురాబాద్ లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తుందని, డంపింగ్ యార్డ్ పాపం టిఆర్ఎస్, కాంగ్రెస్ ల దేనని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. శనివారం మండలంలోని సిరిసపల్లి గ్రామ శివారులో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసే స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హుజరాబాద్ లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని బిజెపి వ్యతిరేకిస్తుందని ఆయన అన్నారు. జనావాసాలకు దగ్గరలో ఉన్న స్థలాన్ని ఎంపిక చేయడం వల్ల వన్యప్రాణులు, ప్రజలు అనారోగ్యాల బారిన పడతారని పేర్కొన్నారు.



అంతేకాకుండా భూగర్భ జలాలు సైతం కలుషితమై పంటలు పండే పరిస్థితి ఉండదని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో కొత్తపల్లి, సిర్సపల్లి, రాంపూర్, తుమ్మనపల్లి గ్రామాల ప్రజలు డంపింగ్ యార్డ్ వల్ల అనారోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన తెలిపారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుమ్లాపూర్ సభలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తామని వ్యతిరేకించింది తానేనని అన్నారు. ఆయన వెంట బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు పంజాల మనోజ్, దామెర అనూష, లక్ష్మీ దుర్గ, పట్టణ, మండల అధ్యక్షులు తూర్పాటి రాజు, రాముల కుమార్, నాయకులు గంగిశెట్టి రాజు, పైళ్ళ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జనాభా గణన సర్వేకు ముందస్తు సమీక్ష

**- గ్రామాల్లో పర్యటించిన తహసీల్దార్ సుమన్**

**రామగిరి, ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి) :**

రాబోయే జనాభా గణన సర్వేను పకడ్బందీగా నిర్వహించేందుకు రామగిరి మండల తహసీల్దార్ పర్నాంది సుమన్ శనివారం పలు గ్రామాల్లో పర్యటించారు. సర్వే ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయడానికి ముందస్తు ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా రత్నాపూర్, నాగేపల్లి, లద్నాపూర్ గ్రామాలను సందర్శించి, జనాభా గణన నిర్వహణపై గ్రామస్థాయి ఏర్పాట్లను పరిశీలించారు. ప్రతి గ్రామంలో సర్వేను సులభంగా నిర్వహించేందుకు జనాభా ఆధారంగా బ్లాకులుగా విభజన చేపట్టనున్నట్లు తెలిపారు. సుమారు 700 నుంచి 800 మంది జనాభాకు ఒక బ్లాక్‌ను ఏర్పాటు చేసి, ఖచ్చితమైన గణాంకాలు సేకరించేలా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. మండల స్టాటిస్టికల్ ఆఫీసర్ అల్వాల రమ్యతో కలిసి గ్రామ పంచాయతీల వారీగా అవసరమైన వివరాలను సేకరించారు. సర్వేలో ఎలాంటి లోపాలు లేకుండా, ప్రతి కుటుంబం వివరాలు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గ్రామస్థాయి సిబ్బంది, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పల్లె ప్రతిమ పీవీరావు, వనం రామచందర్ రావు, కొండవేన దివ్య సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయండి

**జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు మర్రి శ్రీనివాస్ రెడ్డి....**

**. ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 4( ప్రజా జ్యోతి)**



ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో శనివారం రోజు 11 గంటలకు జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు మర్రి శ్రీనివాస్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వము వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే తెరవాలని రైతులు దళారులకు అమ్ముకునే పరిస్థితి వచ్చిందని కొనుగోలు కేంద్రాలు స్థాపించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. వరి కోతలు ప్రారంభమై వారం రోజులు గడుస్తున్నా ఇంతవరకు ప్రభుత్వం ఎక్కడా వరి ధాన్యం కొనుగోలు కేంద్రం తెరవలేదని ఈ సందర్భంగా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు

# కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్లో వన్ లర్న్ ప్రాజెక్టు ఎగ్జిబిట్ షో..

**వేములవాడ, ఏప్రిల్,4:ప్రజాజ్యోతి**



కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్లో వన్ లర్న్ పబ్లిషర్స్ ఆధ్వర్యంలో ఎగ్జిబిట్ షో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ సబ్జెక్టుల వారి చిన్నారులు వివిధ ఎగ్జిబిట్ లు తయారుచేసి అందరినీ ఆకట్టుకున్నారు తెలుగు, హిందీ, ఇంగ్లీష్, సైన్స్ మ్యాథ్స్, సోషల్ సబ్జెక్టుల వారిగా ఎగ్జిబిట్ తయారుచేసి వాటి గురించి అర్థమయ్యే విధంగా తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు చిన్నారులు వివరించారు సబ్జెక్టులు సులభంగా అర్థం కావడానికి ఈ ఎగ్జిబిట్ లు ఉపయోగపడతాయని కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ ప్రిన్సిపల్ ధరక్షన్ వసూపియాతెలియజేశారు. కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ కరస్పాండెంట్ నరాల దేవేందర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు తయారు చేసిన ఎగ్జిబిట్ లో అత్యుత్తముగా చేసిన ఎగ్జిబిట్ లకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో వన్ లర్న్ పబ్లిషర్ కోఆర్డినేటర్, కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ కరస్పాండెంట్ నరాల దేవేందర్, ప్రిన్సిపాల్ ధరక్షన్ వసూపియా, స్కూల్ టీచర్స్ విద్యార్థులతల్లిదండ్రులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం వేడుక ఘనంగా నిర్వహణ

**ముస్తాబాద్, ఏప్రిల్ 4 ( ప్రజా జ్యోతి ):**

ముస్తాబాద్ మండలంలోని రామలక్ష్మణపల్లె గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ మా అగర్వాల్ మరియు సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు గృహప్రవేశాన్ని శుభాకాంక్షల మధ్య ప్రారంభించి, లబ్ధిదారులతో మాట్లాడి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను వివరించారు. గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వారు ప్రస్తావించారు.

ఈ కార్యక్రమంలో రామలక్ష్మణపల్లె కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## నామాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం



**ముస్తాబాద్, ఏప్రిల్ 4 ( ప్రజా జ్యోతి):**
ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో , ఎం ఆర్ ఓ , హౌసింగ్ పి.డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.అలాగే సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి , గ్రామ సర్పంచ్ మదాసు అనిల్ , ఉప సర్పంచ్ తాడెపు కొమరయ్య , ఏ ఎం సి చైర్మన్, వైస్ చైర్మన్, గ్రామ వార్డు సభ్యులు, మండల మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా కొత్త ఇళ్లను పొందిన లబ్ధిదారులు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రభుత్వం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

## పద్మశాలి సమాజ ఐక్యతకు నిదర్శనంగా సన్మాన కార్యక్రమం

**వీణవంక, ఏప్రిల్ 4 ( ప్రజాజ్యోతి )**



ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా పద్మశాలి మున్సిపల్ చైర్మన్‌లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, అలాగే కరీంనగర్ జిల్లాలో ఎన్నికైన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లకు ఆదివారం ఉదయం 10 గంటలకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఆర్టీసీ వర్క్‌షాప్ ఎదుట ఉన్న పద్మశాలి కళ్యాణ మండపంలో ఈ కార్యక్రమం జరగనుంది. ఈ సందర్భంగా గెలుపొందిన ప్రజాప్రతినిధులను సన్మానించి అభినందించనున్నారు.

పద్మశాలి కుల బాంధవులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వీణవంక మండలం వాల్బపూర్ గ్రామానికి చెందిన చేనేత ఐకాస ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి గాదె గుణసాగర్ కోరారు.ఈ సందర్భంగా గాదె గుణసాగర్ మాట్లాడుతూ, పద్మశాలి సమాజానికి చెందిన ప్రజాప్రతినిధులు ప్రజలకు ఆదర్శంగా నిలుస్తూ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. సమాజ ఐక్యతతో ముందుకు సాగితే మరిన్ని విజయాలు సాధించగలమని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమం ద్వారా ప్రజాప్రతినిధుల్లో సేవాభావం మరింత పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## జిల్లా ఆసుపత్రి సిబ్బందికి ఉత్తమ సేవా పురస్కారం

**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి;**
పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న అన్ని వర్గాల సిబ్బందికి వారి పనితీరు ఆధారంగా ప్రతి నెల ఉత్తమ సేవా పురస్కారాన్ని అందజేస్తున్నారు. జిల్లా కలెక్టర్ సూచనల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి అధికారులు తెలిపారు.ఏప్రిల్ నెలకు గాను ఔషధశాల విభాగంలో పనిచేస్తున్న జి. కవిత, కంటి పరీక్షల విభాగంలో పనిచేస్తున్న ఎస్. శైలజ తమ తమ విభాగాల్లో ప్రత్యేక ప్రతిభ కనబర్చినందుకు ఈ నెల ఉత్తమ సేవా పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలియజేసి పురస్కారాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి పర్యవేక్షకుడు డా. కె. శ్రీధర్, నివాస వైద్య అధికారి డా. విజయ్ కుమార్, నర్సింగ్ పర్యవేక్షకురాలు జమునతో పాటు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.




## విద్యార్థుల నుండే ఫీజులు వసూలు చేయాలని హైకోర్టు చేసిన సూచనను పునరాలోచన చేయాలి కొండా.దేవయ్య

**ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పూర్తిగా చెల్లించి కళాశాల యాజమాన్యాల,విధ్యార్థుల ఇబ్బందులు తొలగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి!**

**వేములవాడ,ఏప్రిల్,4:ప్రజాజ్యోతి**
విధ్యార్థులు పోరాడి సాధించుకు న్న ఫీజు రీయింబర్స్మెంట్ పథకం నిర్వీర్యం కాకుండ ప్రభుత్వం తగి న చర్యలు గైకోనాలి విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెం ట్ స్కాలర్షిప్స్ బకాయిలు గత నాలుగు ఏండ్ల నుండి సుమారు 8,000 వేల కోట్ల బకాయిలు ప్ర భుత్వం నుండి రావడంలో జరు గుచున్న జాప్యంతో, కళాశా లల యాజమాన్యాలు నానా ఇబ్బం దులు పడుతున్నామని ప్రభు త్వం నుండి రావాల్సిన బకాయి లు చెల్లించేలాగ చర్యలు చేపట్టా లని కోరుతూ,హైకోర్టును ఆశ్ర యించగా,వచ్చే విద్యా సం!!నుండి విద్యార్థులే ఫీజులు చెల్లిం చాలని,ప్రభుత్వం బకాయిలు చె ల్లించాక తిరిగి విధ్యార్థులు చెల్లిం చిన ఫీజులను తిరిగి చెల్లించాల ని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వు లు జారీచేయడం జరిగిందని తుది తీర్పునకు లోబడి ఫీజుల వసూలు విధానం ఉంటుందని తుది తీర్పు మధ్యంతర ఉత్తర్వు లకు భిన్నంగా ఉంటే విధ్యార్థుల నుండి వసూలు చేసిన ఫీజులను కాలేజీలు తిరిగి చెల్లించాల్సి ఉం టుందని ధర్మాసనం పేర్కొనడం జరిగిందని రాష్ట్ర బీసీ నేతలు కొండ దేవయ్య, పొలాస నరేందర్ లు అన్నారు.

ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాలకు చెందిన పేద విద్యార్థులు ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ పైననే ఆధారపడి విధ్యను అభ్య సిస్తున్నారని,హైకోర్టు సూచన మే రకు నిరుపేద విద్యార్థులు కళాశా ల ల యాజమాన్యాలకు ఫీజులు చెల్లించలేరని, ప్రభుత్వం కళాశాల యాజమాన్యాలకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ ,స్కాలర్షిప్స్ బకాయిలు సుమారు 8,000 కోట్ల రూపాయలను ప్రభుత్వం నుండి కళాశాల యాజమాన్యాలకు ఇ ప్పించేలా చర్యలు చేపట్టాలని విద్యార్థులే వచ్చే విద్యా సంవత్స రం నుండి ఫీజులు చెల్లించాలని చేసిన సూచనను పున పరిశీలన చేయ గలరని న్యాయమూర్తుల కు బీసీ నేతలు కొండ దేవయ్య, పొలాస నరేందర్ విజ్ఞప్తి చేశారు. ఎస్సీ,ఎస్టీ ఫీజు రీయింబర్స్మెంట్ కు రాష్ట్ర వాటా విడుదల చేయక పోవడంతో కేంద్ర నిధులు 276 కోట్ల నిధులు వెనక్కి వెళ్ళినట్లుగా వార్తలు వస్తున్నాయని,రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన వాటా ను చెల్లించి వెనకకు వెళ్లిన కేంద్ర నిధులు వెంటనే తెప్పించాలని,4 ఏండ్ల నుండి చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ పథకం బకాయి లు మొత్తం చెల్లించి



విధ్యార్థుల కు కళాశాల యాజమాన్యాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుం డా తక్షణమే చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వంనుకొండదేవయ్య పటేల్, పొలాస నరేందర్లుకోరారు.విద్యా మంత్రిగా ఉన్న సిఎం విధ్యార్థులకు నాణ్యమైన విద్య ను అందించాలని,బడ్జెట్లో విద్య కు 15 శాతం కేటాయిస్తామని కేవలం8.22 శాతంతో 26,108 కోట్లు కేటాయించడం జరిగిందని, ఎది ఏమైనప్పటికీ సిఎం విద్యా మంత్రి కావడంతో విద్యా విధానం లో ఎలాంటి ఇబ్బందులు కల్గవద్ద ని నాణ్యమైన ఆధునికమైన ల్యా బులు డిజిటల్,క్లాస్ రూమ్స్ లైబ్రెరీ ఉపాధ్యాయుల కొరత లే కుండ విద్యను అందించాలని సిఎం రేవంత్ను బీసీనేతలు కోరా రు.

## బాల్యంలోనే బాలసాహిత్యం నేర్పించాలి

**ప్రముఖ బాల సాహిత్య రచయిత వాసర వేణి పరుశరాములు..**

**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి )**
ఎల్లారెడ్డిపేట మండలంలోని సింగారం ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఉదయం 11 గంటలకు బాలగేయ రచనపై కార్యాశాల నిర్వహించారు. బాల సాహిత్య రచయిత డాక్టర్ వాసవి పరశు రాములు బాలలు ప్రతి ఒక్కరూ పాటలు, కవిత్వం రాయవచ్చు అని పిల్లలకి అందుబాటులో ఉన్న మా నాన్న, గురువులు, ఇల్లు ,పాఠశాల, రైతులు



,కూలీ, పంటలు ,చదువు ,పిల్లల సంబంధించిన అన్ని కోణాల్లో స్పందించి గేయాలు కవిత్వం, వచన కవిత్వం రాయవచ్చును అన్నారు. బాల్యము అందంగా చక్కగా మలుచుకోవాలని నైతిక మానవతా విలువలను అలవర్చుకోవాలని అదేవిధంగా గురువులను, పెద్దలను గౌరవించాలని ,భవిష్యత్తులో మేధావులుగా సమాజ నిర్మాణతలుగా మీరు రాణించాలని అన్నారు. తాను ప్రాథమిక విద్య ఈ పాఠశాలలో చదివానాన్ని చక్కగా ఈ సంవత్సరం పిల్లల రచనలతో పుస్తకం తేవాలని తమ వంతు సహకారం ఉంటుందని మాతృభాషలో పట్టణాలేఖ లో రాణించి 29 విద్యార్థుల తెలంగాణ తెలుగు భాషా సంఘం యొక్క ప్రశంసా పత్రాలను అందించి అభినందించారు. అనంతరం టీచర్లను సన్మానించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు డాక్టర్ వాసవి పరశు రాములను శాలువాతో సత్కరించారు.

## కన్నుల పండువగా శ్రీ సీతారామచంద్రస్వామి రథోత్సవం

**-మహోత్సవంలో పెద్ద ఎత్తున పాల్గొన్న వివిధ జిల్లాలకు చెందిన భక్తులు**

**గంభీరావుపేట ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి)**
శ్రీ సీతారామస్వామి నామస్మరణ మార్మోగింది. గంభీరావుపేట మండల కేంద్రంలో శ్రీ సీతారామస్వామి ఐదంతస్తుల రథోత్సవ పై శనివారం రోజున అత్యంత వైభవంగా కన్నుల పండువగా సాగింది. శ్రీరామనవమి నుండి ఆలయంలో మొదలైన బ్రహ్మోత్సవాల 9వ రోజు ఆలయం నుండి బయలుదేరిన స్వామి వారిని ఐదంతస్తుల రథోత్సవ సేవ పై ప్రజల దర్శనానికి పురవీధుల గుండా ఊరేగింపారు. ముందుగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథోత్సవ మహోత్సవంలో పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారికి మంగళ హారతులతో పాటు స్వామివారికి కట్న కానుకలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. శనివారం తెల్లవారుజామున స్వామివారి రథోత్సవం జరగనుంది. రథోత్సవ మహోత్సవం పురస్కరించుకొని వచ్చే భక్తులకు పలువురు గ్రామస్తులు మంచినీరు, మజ్జిగ సౌకర్యం కల్పించారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా



ఆలయ కమిటీ సభ్యులు దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షించారు.

# జిల్లా స్థాయి నమూనా ఐక్యరాజ్యసమితి సమావేశం నిర్వహణ

**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి;**

జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సామాజిక వేదిక సహకారంతో శనివారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి నమూనా ఐక్యరాజ్యసమితి సాధారణ సభ సమావేశాలు నిర్వహించారు. జిల్లాలోని పదకొండు ప్రధానమంత్రి శ్రీ పాఠశాలల నుంచి 38 మంది విద్యార్థులు వివిధ దేశాల ప్రతినిధులుగా పాల్గొని అంతర్జాతీయ అంశాలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. అంతర్జాతీయ వార్తా మాధ్యమాల ప్రతినిధుల పాత్రలను కూడా విద్యార్థులు పోషిస్తూ తమ అభిప్రాయాలను వెల్లడించారు.

బాలల హక్కులు, నాణ్యమైన విద్య, బాలల ఆరోగ్య సంరక్షణ వంటి అంశాలపై పాత్రధారణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో అంతర్జాతీయ సమస్యలపై అవగాహన పెంపొందించడంతో పాటు భవిష్యత్తు నాయకులుగా ఎదగడానికి అవసరమైన నాయకత్వ లక్షణాలు, వాదన నైపుణ్యాలు అభివృద్ధి చెందుతున్నాయని నిర్వాహకులు తెలిపారు.



ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి జీ శారద మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత సేవల్లో చేరి దేశ తరఫున అంతర్జాతీయ వేదికలపై ప్రాతినిధ్యం వహించాలని ఆకాంక్షించారు. జిల్లా విద్యా పర్యవేక్షణ అధికారి పి.ఎం. షేక్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో విషయ పరిజ్ఞానం, భావ వ్యక్తీకరణ నైపుణ్యాలను పెంపొందించడంలో ఉపయో గకరమని అన్నారు.

పోటీలలో సి.హెచ్. కీర్తి (అప్పన్నపేట) మొదటి బహుమతి, బి. అద్వైత్ (లింగాపూర్ నమూనా పాఠశాల) రెండవ బహుమతి, టి. రిషిత (అప్పన్నపేట) మూడవ బహుమతి సాధించారు. విజేతలకు జిల్లా విద్యాధికారి జి. శారద జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. పెద్దపల్లి జిల్లా నుంచి 11 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం విశేషం.

ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మండల విద్యా అధికారి ఆగయ్య, అప్పన్నపేట ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం, తెలంగాణ సామాజిక వేదిక ప్రతినిధులు మార రమేష్, లింగం శ్రీనివాస్, గడ్డం రాజనర్సు, కొండం శ్రీనివాసరెడ్డి, వనపర్తి అంజయ్య, మూల శ్రీనివాస్, పుల్లూరి అంజయ్య, ఎం. కుమారస్వామి, ఎం. దేవరాజు, ఎన్. రాజేశం తదితరులు పాల్గొన్నారు

# డంపింగ్ యార్డ్ రద్దు ఉద్యమంలో రాజకీయాలు వద్దు

**- జేఏసీ పోరాటానికి పూర్తి మద్దతు ఇస్తా**

**- మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్**

**హుజురాబాద్, ఏప్రిల్ 04, ప్రజా జ్యోతి :**

హుజురాబాద్ లో డంపింగ్ యార్డ్ రద్దు చేయాలని చేస్తున్న ఉద్యమంలో రాజకీయాలు చేయవద్దని మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. శనివారం హుజరాబాద్ పట్టణంలో జేఏసీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన నిరసన దీక్ష శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... డంపింగ్ యార్డ్ పెట్టి ఈ ప్రాంతాన్ని విషతుల్యం చేస్తున్నటువంటి దుర్మార్గపు చర్య కు వ్యతిరేకంగా ప్రజలందరూ పోరాడాలని పిలుపునిచ్చారు. 30 కిలోమీటర్ల పరిధిలో ఉన్న ప్రజలు అనేక రోగాల బారిన పడతారని జవహర్ నగర్, బాలాజీ నగర్ సజీవ సాక్షమని అన్నారు. వేస్టు టు ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటు చేయడం వల్ల 15 కిలోమీటర్ల మేర భూగర్భ జలాలు, సర్వనాశనం అవుతాయని, బోర్లు వేస్తే నీరు పచ్చగా వస్తుందని తెలిపారు. పేరుకే మిషన్లు ఏర్పాటు చేస్తారని కానీ విద్యుత్ ఉత్పత్తి చేయరని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కాయిత రాములు, కామని రవీందర్, జేఏసీ నాయకులు వేల్పుల రత్నం, పలకల ఈశ్వర్ రెడ్డి, వేల్పుల ప్రభాకర్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, కౌన్సిలర్ వర్జిన్ రవీందర్రావు, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## 8న జాబ్ మేళా నిర్వహణ

**- జిల్లా ఉపాధి కల్పనాధికారి వై.తిరుపతిరావు**

**పెద్దపల్లి ప్రతినిధి , ఏప్రిల్ –04 ప్రజా జ్యోతి:**

జిల్లాలోని నిరుద్యోగ యువకులకు పెద్దపల్లి జిల్లాలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్, ఫైనాన్స్ కంపెనీలో ఉపాధి కల్పించుటకు ఏప్రిల్ 8న బుధవారం రోజున జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి వై.తిరుపతిరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్, ఫైనాన్స్ కంపెనీలో 15 మార్కెటింగ్ పోస్టులు వివిధ మండలాల్లో ఖాళీగా ఉన్నాయని జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని , విద్యార్హత ఏదైనా డిగ్రీ, వయస్సు 25 సంవత్సరాలు నుండి 40 సంవత్సరాల లోపు ఉండాలని, ఆసక్తి గలవారు ఏప్రిల్ 08 బుధవారం ఉదయం 11 గంటలకు విద్యార్హత పత్రాలు, పని అనుభవం, ఆధార్ కార్డు జిరాక్స్ లతో పెద్దకాల్వల లోని నూతన కలెక్టర్ భవన సముదాయం మొదటి అంతస్థులో గది నెంబర్ 233లో వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 8985336947, 8121262441 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## భారత రాజ్యాంగం పై విస్తరణ ఉపన్యాస కార్యక్రమం



**గంభీరావుపేట ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి):**

గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. ఎం ప్రభాకర్ అధ్యక్షతన, శనివారం రోజునరాజనీతి శాస్త్ర అధ్యాపకులు పాక ధర్మపురి ఆధ్వర్యంలో, డాక్టర్ ఎన్. హరిబాబు రాజనీతి శాస్త్ర అధ్యాపకులు గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ (అటనమస్) సిద్దిపేట వారు భారత రాజ్యాంగం, చారిత్రక నేపథ్యం రాజ్యాంగ పరిషత్ ఏర్పాటు,ముఖ్య లక్షణాలు, భారతరాజ్యాంగ ప్రాధాన్యత పైన క్షుణ్ణంగా విస్తరణ ఉపన్యాసం ఇవ్వడం జరిగింది

కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం గురించి క్షుణ్ణంగా వివరించిన అధ్యాపకుని అభినందిస్తూ విద్యార్థులు భారత రాజ్యాంగం పైన అవగాహన కలిగి ఉండాలని కోరారు. అనంతరం అధ్యాపకుని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐక్య సి కోఆర్డినేటర్ డాక్టర్. వై. ఆంజనేయులు, డబ్ల్యూ సి కోఆర్డినేటర్ వి. వాణి టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్. శ్రావణ్ కుమార్, డాక్టర్.కేవీ బిక్షమయ్య, శ్రీనివాస్ మనోహర్, సుచరణ్, శంకర్ దీపికా,భార్గవి రమ్య, రవీందర్,తదితర అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై సానుకూలం



**చొప్పదండి, ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి):**

చొప్పదండి మండలం మంగళపల్లి గ్రామ అభివృద్ధి పనుల కోసం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించారని గ్రామ కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. కురుమవాడ సిసి రోడ్డు నిర్మాణం, డ్రైనేజీ నిర్మాణం, ఎస్సీ కాలనీలోని డ్రైనేజీ రిపేరు తదితర అంశాల పైన ఎమ్మెల్యేకు వివరించామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగల్లు శేఖర్, నాయకులు బడుగు నరేష్, పెద్దెల్లి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నేత తండ్రి మృతి

# కుటుంబాన్ని ఓదార్చిన ఈటల రాజేందర్



**వీణవంక, ఏప్రిల్ 4 (ప్రజాజ్యోతి )**

వీణవంక మండలం వాల్బపూర్ గ్రామానికి చెందిన బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి తండ్రి పరమపదించిన సందర్భంగా మాజీ మంత్రి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మాజీ మ్మెల్యే బుడిగే శోభ, సంతోష్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా ఈటల రాజేందర్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ పరామర్శ కార్యక్రమంలో మాజీ సర్పంచ్తో పాటు బీజేపీ సీనియర్ నాయకులు కొమురయ్య, దొమ్మటి రాయమల్లు, సత్యనారాయణ,జీడీ రాజు, మహేష్,కుమార్, మోహన్, కుమార్, సాగర్, బక్కయ్య, భాస్కర్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# వరిలో అగ్గి తెగులు రైతన్న దిగులు,

**యాసంగి దిగుబడి రాదని**

**ఆందోళనలో అన్నదాత,**



**శంకరపట్నం ఏప్రిల్ 4( ప్రజా జ్యోతి)**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం రైతులు ఆరుగాలం శ్రమించి అన్నదాతలకు పంట చేతికందే వరకు అనుమానమే వరిలో అగ్గి తెగులు వేరు కుళ్ళు తెగులు సోకి వరి గొలుసు ఎండిపోతుంది తెగుళ్ల నివారణకు ఇప్పటివరకు నాలుగు సార్లు మందులు కొట్టిన తెగుళు తగ్గలేదు గ్రామాల్లో రైతులు పంట పొలాలను తెగుళ్ల తాకిడి నుంచి కాపాడుకోవడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నారు చాలా గ్రామాల్లో వరి ప్రస్తుతం గోలుక దశలో ఉండి మెడ విరుపు అగ్గి తెగులు సోకి గులక ఎండిపోతుంది పిచికారి చేసిన అగ్గి తెగుళ్ళను నివారించలేకపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వరిలో అగ్గితెగుళ్ల మెడివిరుపు నివారించకపోతే దిగుబడి తగ్గిపోయి పెట్టుబడి వచ్చే అవకాశం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిహెచ్ఓ రమేష్ కుమార్



**గంభీరావుపేట ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి):**
గంభీరావుపేట మండలంలోని నర్మల మహిళా గురుకుల పాఠశాలలో శనివారం రోజున గురుకుల పాఠశాలను లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సి హెచ్ ఓ రమేష్ కుమార్ తనిఖీ చేసి వంటగదిలను, పరిసర ప్రాంతాలను తిరిగి పిల్లలతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. వారు మాట్లాడుతూ మెనూ ప్రకారం పిల్లలకు రోజు ఆహార అందించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులపాటు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్ వేర్ ఇంజనీర్ మృతి



**కరీంనగర్ క్రైం,ఏప్రిల్ 04,(ప్రజాజ్యోతి):**
కరీంనగర్ రూరల్ ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్ వేర్ ఇంజనీర్ దుర్మరణం చెందాడు,మానకొండూరు మండలం అన్నారం గ్రామానికి చెందిన పోత్తర్ల అశోక్ (31) శుక్రవారం సాయంత్రం తన పల్సర్ బైక్‌పై ఇరుకుల్ల నుంచి కరీంనగర్ వైపు వస్తుండగా ఎదురుగా వచ్చిన లారీ అకస్మాత్తుగా బైక్ ఢీకొంది. ఈ ప్రమాదంలో అశోక్‌కు తల,ఛాతి,మెడ భాగాల్లో తీవ్ర గాయాలు కాగా,ముందుగా చల్మెడ ఆస్పత్రికి తరలించి,అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ నిమ్స్‌కు తీసుకెళ్లారు.అక్కడ వైద్యులు పరీక్షించి మృతిచెందినట్లు నిర్ధారించారు.మృతదేహాన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని.ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్‌ను త్వరలోనే పట్టుకుంటామని సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.

## మాజీ మావోయిస్టు నేత మల్ల రాజిరెడ్డితో ఆరెల్లి కొమురయ్య భేటీ

**రామగిరి, ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి) :**
మంథని ప్రాంతంలో సీపీఐ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, పొలిట్ బ్యూరో మెంబర్ మల్ల రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్ ను కాంగ్రెస్ నేత ఆరెల్లి కొమరయ్య గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించారు. ఈ భేటీలో మల్ల రాజిరెడ్డి ఆరోగ్య పరిస్థితి వంటి అంశాలపై పరస్పరం చర్చించినట్లు సమాచారం. ప్రాంతీయ పరిస్థితులు, సామాజిక--రాజకీయ పరిణామాలపై కూడా అభిప్రాయాలను పంచుకున్నట్లు తెలిసింది. ఈ సమావేశం ద్వారా వ్యక్తిగతంగా శుభాకాంక్షలు తెలియజేసి, ఆరోగ్యం గురించి ఆరా తీసినట్లు కొమరయ్య గౌడ్ వెల్లడించారు.



# యూడీఐడి కార్డు ఉన్నా ప్రయోజనం లేదు పక్షవాతం బాధితుల ఆవేదన

**ముస్తాబాద్: ఏప్రిల్ 4 ( ప్రజా జ్యోతి):**
పక్షవాతం బాధితులకు జారీ చేసిన యూడీఐడి కార్డులు ప్రస్తుతం ప్రయోజనం లేకుండా మారాయని బాధితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సదరం సర్టిఫికేట్ గడువు ముగిసిన వారికి యూడీఐడి కార్డులు జారీ చేసినప్పటికీ, అవి ఎలాంటి ప్రభుత్వ సదుపాయాలకు ఉపయోగపడటం లేదని వాపోతున్నారు.
గతంలో సదరం సర్టిఫికేట్ ఉన్నప్పుడు బస్సు రాయితీలు, ఇతర ప్రభుత్వ ప్రయోజనాలు సులభంగా లభించేవని తెలిపారు. అయితే ప్రస్తుతం యూడీఐడి కార్డు ఉన్నప్పటికీ ఆ సదుపాయాలు నిలిచిపోయాయని అంటున్నారు. ముఖ్యంగా బస్సు రాయితీ లేకపోవడం వల్ల ప్రయాణాలు చేయడం కష్టంగా మారిందని చెబుతున్నారు. అలాగే వికలాంగుల పింఛన్ల విషయంలో స్పష్టత లేక అనేక మంది లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అర్హులైనప్పటికీ పింఛన్లు అందక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని బాధితులు వాపోతున్నారు.పక్షవాతం కారణంగా చాలా మంది మంచానికే పరిమితమై కుటుంబ సభ్యులపై ఆధారపడాల్సి వస్తోందని గ్రామస్థులు తెలిపారు. ఈ నేపథ్యంలో వెంటనే వికలాంగుల పింఛన్లు మంజూరు చేయడంతో పాటు రవాణా రాయితీలు పునరుద్ధరించాలని బాధితులు, గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



# ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు, ఆర్థిక సాయం అమలు చేయాలంటూ జేఏసీ డిమాండ్

**సుల్తానాబాద్, ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి)**
ఆటో డ్రైవర్లకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఆటో జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు మంద రవికుమార్ తీవ్రంగా విమర్శించారు. సుల్తానాబాద్‌లోని పెరిగిద్ద హనుమాన్ దేవాలయంలో శనివారం నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.
జిల్లా అధ్యక్షుడు రేణిగుంట్ల సురేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై మండిపడ్డ మంద రవికుమార్, 2023 ఎన్నికల సమయంలో ఆటో డ్రైవర్ల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడం, ప్రతి డ్రైవర్‌కు రూ.12 వేల ఆర్థిక సాయం అందిస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన శ్రీధర్ బాబు ఆ వాగ్దానాలను విస్మరించారని ఆరోపించారు.
రాష్ట్రవ్యాప్తంగా ఆటో డ్రైవర్లు ఆర్థిక ఇబ్బందులతో తీవ్రంగా నలుగుతున్నారని, ఇప్పటివరకు వందకు పైగా మంది ఆత్మహత్యలకు పాల్పడటం దురదృష్ట కరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత మంత్రి నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.అలాగే ఇటీవల అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆటో డ్రైవర్ల కోసం ప్రత్యేక పథకం తీసుకురావాలని హామీ ఇచ్చిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాటలు కూడా అమలుకావడం లేదని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పష్టమైన నిర్ణయం తీసుకుని ఆటో డ్రైవర్లకు న్యాయం చేయాలని కోరారు.
భవిష్యత్తులో హక్కుల సాధన కోసం ఉద్యమాలను మరింత ఉద్ధృతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, రాష్ట్రవ్యాప్తంగా ఆటో డ్రైవర్లు ఐక్యంగా పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాంపల్లి, ఆనంద్, శ్రీనివాస్, స్వామి, వరుణ్, రమేష్, తిరుపతి, రాజు, సది, సురేష్, సదాకర్ తదితరులు భారీగా పాల్గొన్నారు.



## గర్జన పెల్లి ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం

**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి )**
వీర్నపల్లి మండలంలోని గర్జనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం రోజు పాఠశాల వార్షికోత్సవ సెలబ్రేషన్ జరిగింది . ఈ కార్యక్రమంలో గర్జన పెల్లి ప్రభుత్వ పాఠశాలలో చదివిన ముద్దుబిడ్డ పెద్దపెల్లి డిసిపి రామ్ రెడ్డి నాయక్ ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమాలు పాల్గొన్నారు. విద్యార్థి లు నృత్య కోలాటాలతో సభా ప్రాంగణం ఆనందంతో వెల్లివిరిసింది. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా పబ్లిక్ పాస్పోర్టర్ పెంట శ్రీనివాస్ , రాజన్న సిరిసిల్ల జిల్లా క్రీడల శాఖ అధికారి అజ్మీర్ రామదాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు గర్జనపల్లి సర్పంచ్, ఉప సర్పంచ్, పాలకవర్గ సభ్యులు గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

## ఆన్-సైట్ ఎఫ్ఐఆర్ విధానంపై సీపీ గౌష్ ఆలం సమీక్ష

**కరీంనగర్ క్రైం,ఏప్రిల్ 04,(ప్రజాజ్యోతి):**
కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆన్-సైట్ ఎఫ్ఐఆర్ నమోదు విధానం అమలుపై సీపీ గౌష్ ఆలం శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్లతో ఈ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆన్-సైట్ ఎఫ్ఐఆర్ విధానం కీలకమని పేర్కొన్నారు.మహిళలు,చిన్నారులు, వృద్ధులు పోలీస్ స్టేషన్‌కు రాకుండా సంఘటన స్థలంలోనే ఫిర్యాదు స్వీకరించి ఎఫ్ఐఆర్ నమోదు చేయడం ద్వారా వేగవంతమైన సేవలు అందించవచ్చని తెలిపారు.సంఘటన సమాచారం అందిన వెంటనే స్పందించి బాధితుల వద్దకు వెళ్లి ఫిర్యాదు స్వీకరించాలని, అక్కడికక్కడే ప్రాథమిక స్టేట్మెంట్ నమోదు చేయాలని అధికారులకు సూచించారు. నమోదు చేసిన ఎఫ్ఐఆర్ కాపీని బాధితులకు అందించాలని తెలిపారు. ఈ సమావేశంలో సీసీఆర్బి ఏసీపీ శ్రీనివాస్ జి, ఇన్‌స్పెక్టర్లు సరిలాల్, రిజర్వు ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు బొప్పబిక్షపతినిసన్మానించిన మున్నూరు కాపు జిల్లా అధ్య క్షుడు బొప్ప దేవయ్య

**వేములవాడ,ఏప్రిల్,4:ప్రజాజ్యోతి**

వేములవాడ పట్టణంలో కాపు సత్రం నందు టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు ఎన్నికలలో గెలిచిన బొప్ప బిక్షపతిని మున్నూరు కాపు జిల్లా అధ్యక్షుడు బొప్ప దేవయ్య అధ్యక్షుడు బిక్షపతి ఇంటిలో ఘనంగా సన్మానించారు ఇంకా ఎన్నో పదవులు పొంది ప్రజలకు సేవ చేయాలని కోరారు జర్నలిజం ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండి ప్రజల సమస్యల ను వెంట వెంట ప్రభుత్వంకు తెలి యజేస్తూ ప్రజల యొక్క కష్టాలు నష్టాలు ప్రభుత్వం దృష్టికి తెచ్చేదే పత్రికలు వాటిని వ్రాసి ప్రజలు కు తెలియజేయవారే పాత్రికేయులు ఈ రోజులలో ప్రజలుకు అన్ని విషయాలు తెలవాలంటే డిజి టల్ మీడియా ప్రింట్ మీడియా అవసరం ఎంతైనా ఉంది అని అన్నారు ఈ కార్యక్రమంలోజిల్లా మున్నూ రు కాపు ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎర్రము మల్లయ్య గంభీరావుపేట బిజెపి మండల అధ్యక్షుడు గంట అశోక్ వైద్యమిత్రుడు మహేష్ గౌ డ్ బొప్పా శంకర్ బొప్ప రాజు తదితరులు పాల్గొన్నారు



# సహారా ఇండియా డబ్బులు ఇప్పించాలి

**కోనరావుపేట, ఏప్రిల్.(ప్రజా జ్యోతి)**

సహారా ఇండియా కంపెనీలో డిపాజిట్ చేసుకున్న లబ్ధిదారులకు తిరిగి డబ్బులు ఇప్పించాలని సిపిఎం జిల్లా సభ్యురాలు జవ్వాజి విమల, కోరారు. శనివారం సహారా ఇండియా కంపెనీలో డిపాజిట్ చేసిన లబ్ధిదారులతో కలిసి తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. కూలీలు, కార్మికులు సహారా ఇండియా కంపెనీలో పైసా పైసా కూడా పెట్టి డిపాజిట్ చేసుకున్నారని అన్నారు. ఆ కంపెనీకి సంబంధించిన కార్యాలయాలు మూసివేశారని ఆరోపించారు. ఎలాగైనా డిపాజిట్ చేసిన డబ్బులను లబ్ధిదారులకు ఇప్పించాలని కోరారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు బొమ్మరాజు శ్రీరాములు గణేష్ శ్రీలత, పద్మ, దేవవ్వ, శ్రీనివాస్, బాలయ్య, లావణ్య, సప్న తదితరులు ఉన్నారు.



## ఎరుకల సంఘం మండల అధ్యక్షుడిగా ఉండాటి రమేష్ ఎన్నిక



**సుల్తానాబాద్, ఏప్రిల్ 4: (ప్రజా జ్యోతి)**

ఆదివాసి ఎరుకల సంఘం సుల్తానాబాద్ మండల అధ్యక్షునిగా ఉండాటి రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ విషయాన్ని పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు అంగడి కుమార్ ప్రకటించారు. శనివారం స్థానిక విశ్రాంతి భవనంలో అంగడి కుమార్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మండల కమిటీ ఎన్నికలు నిర్వహించగా, అధ్యక్షుడిగా ఉండాటి రమేష్ ఎంపికయ్యారు. పూర్తిస్థాయి కమిటీని త్వరలో జరిగే సమావేశంలో ప్రకటిస్తామని ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఉండాటి రమేష్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో మండలంలో ఎరుకల సంఘాన్ని బలోపేతం చేసి, గ్రామ స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేస్తానని చెప్పారు. ఆదివాసి ఎరుకలు సామాజిక, విద్యా, రాజకీయ రంగాల్లో వెనుకబడి ఉన్నారని, వారికి తగిన ప్రాధాన్యత కల్పించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

అనంతరం నూతన అధ్యక్షుడిని అంగడి కుమార్, సీనియర్ నాయకుడు రేవెల్లి ఎల్లయ్య శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఉండాడి నరేష్, ఉండాడి నవీన్, రేవెల్లి అంజి, గణేష్, లచ్చయ్య, సాయి, కనకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కాలనీలోని భూములకు ఎలాంటి పట్టాలు ఇవ్వద్దు.



**కొనరావుపేట,ఏప్రిల్ 04(ప్రజాజ్యోతి)**

కోనరావుపేటమండలం సుద్దాల ఎస్సీ కాలనీలోని జమ్మి చెట్టు వద్ద ఉన్న భూములు కొంతమంది పట్టాలు చేసుకోవాలని చూస్తున్నారని వాటికి ఎలాంటి పట్టాలు ఇవ్వద్దని సుద్దాల సర్పంచ్ కుంటెల్లి నాగరాజు, కోరారు. శనివారం తహసిల్దార్ వరలక్ష్మికి వినతి పత్రం అందచేశారు. సుద్దాల బస్టాండ్ ఆవరణలోని జమ్మి చెట్టు వద్ద ఉన్న ప్రభుత్వ భూములు కొంతమంది తప్పుడు ధ్రువపత్రాలను సమర్పించి పట్టాలు చేసుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు సర్వే నంబర్ 300,231,232 గల భూములకు ఎలాంటి అనుమతులు ఇవ్వద్దని కోరారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు ఎర్రవెల్లి నాగరాజు, కచ్చకాయల మహేష్, బుర్ర రమేష్, ఉప్పుల గంగయ్య, ఎర్రబెల్లి విజయ్, సాయి, వంశీ, కనక సిద్ధిరాజు తదితరులు ఉన్నారు.

## తెలంగాణ మన ఇసుక వాహనం




**- ప్రజలకు అవగాహన**

**- తహసిల్దార్ మారుతి రెడ్డి**

**గంభీరావుపేట ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి):**

గంభీరావుపేట మండల ప్రజలకు తహసిల్దార్ మారుతి రెడ్డి శనివారం రోజున పత్రికా సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ,

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెలంగాణ మన ఇసుక వాహనం"పథకం ద్వారా ఇసుక సరఫరాను పారదర్శకంగా, సులభంగా మరియు తక్కువ ధరలలో అందుబాటులో ఉంచడం జరుగుతోంది అని,ఈ విధానంలో, ప్రజలు మధ్యవర్తుల అవసరం లేకుండా నేరుగా ఆన్‌లైన్ ద్వారా ఇసుకను బుక్ చేసుకునే సౌకర్యం కల్పించబడింది అని తెలిపారు. దీనివల్ల అక్రమ రవాణా నివారించబడుతుంది అని అన్నారు. ఈ పథకం ముఖ్యాంశాలు,ఆన్‌లైన్ ద్వారా సులభంగా ఇసుక బుకింగ్ప్రభుత్వ నిర్ధారిత ధరల ప్రకారం సరఫరానమోదు చేసిన వాహనాల ద్వారా ఇంటి వద్దకు సరఫరాఅక్రమ ఇసుక రవాణా నియంత్రణ:అందరు ప్రజలు అధికారిక వెబ్‌సైట్ ద్వారానే ఇసుకను బుక్ చేసుకోవాలని, అనధికారిక వ్యక్తులు లేదా మధ్యవర్తులను ఆశ్రయించకూడదని కోరడమైనది. ఎవరైనా అధిక ధరలు వసూలు చేసినా లేదా అక్రమ రవాణా గమనించినా, సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వగలరు. ఈ పథకం ద్వారా సహజ వనరుల సంరక్షణతో పాటు సమానంగా ఇసుక పంపిణీ చేయడం ప్రభుత్వ లక్ష్యం. ప్రజల ప్రయోజనార్థం జారీ చేయబడినది. తహశీల్దార్, మారుతి రెడ్డి ప్రజలకు తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇద్దరికి జైలు శిక్ష

**సుల్తానాబాద్, ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి)**

డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన ఇద్దరికి కోర్టు జైలు శిక్ష విధించిన సంఘటన సుల్తానాబాద్‌లో చోటుచేసుకుంది. స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ చంద్రకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో మద్యం సేవించి వాహనం నడుపుతున్న మెట్టు ప్రసాద్, బి. రవి అనే వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు వారిని సుల్తానాబాద్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టులో న్యాయమూర్తి దుర్గం గణేష్ సమక్షంలో హాజరుపరచగా, కేసును విచారించిన న్యాయమూర్తి ఇద్దరికి తలో రూ.1000 జరిమానా విధిస్తూ మూడు రోజుల సాధారణ జైలు శిక్షను ఖరారు చేశారు. అనంతరం వారిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ చంద్రకుమార్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడపడం చట్టవిరుద్ధమని, ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే ఈ తరహా చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనదారులు తప్పనిసరిగా అవసరమైన పత్రాలు వెంట ఉంచుకోవాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం ద్వారా తమ భద్రతను కాపాడుకోవాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌పై పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తుండటంతో వాహనదారులు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## కెసిఆర్ క్యాంపు కార్యాలయం పై దాడి గర్హనీయం



**చొప్పదండి, ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి):**

గజ్వేల్‌లో బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ క్యాంప్ కార్యాలయం పై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసి అద్దాలు, ఫర్నిచర్‌ను ధ్వంసం చేయడం గర్హనీయమని చొప్పదండి నియోజకవర్గం బిఆర్ఎస్ యువజన విభాగం ఉపాధ్యక్షుడు భక్తు విజయ్ కుమార్ అన్నారు. గోడల పై బలవంతంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోను ఏర్పాటు చేయడం, ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. క్యాంప్ కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకుని ఇలాంటి దౌర్జన్యానికి పాల్పడటం కాంగ్రెస్ పార్టీ అహంకారం,అసహనం, రాజకీయ దివాళాను స్పష్టంగా చూపిస్తున్నదని అన్నారు. క్యాతనపల్లి, ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయాన్ని, జీర్ణించుకోలేక ఈ రకమైన నీచ రాజకీయాలకు దిగడం అత్యంత దారుణమని విమర్శించారు. క్యాంప్ కార్యాలయాలు ప్రజా ప్రతినిధుల నివాసాలే తప్ప ముఖ్యమంత్రి ఫోటోలు పెట్టాల్సిన ఎలాంటి నిబంధన లేదని పేర్కొన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, లేనియెడల బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# గజ్వేల్‌లో కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి దుర్మార్గం

**- బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకుడు రాపర్తి అఖిల్ గౌడ్ ఆగ్రహం**

**వీణవంక, ఏప్రిల్ 4 (ప్రజాజ్యోతి):**



గజ్వేల్‌లో ప్రతిపక్ష నేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడిని బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకుడు రాపర్తి అఖిల్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనను ఆయన దుర్మార్గ చర్యగా అభివర్ణించారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన కేసీఆర్ కార్యాలయంపై దాడి చేయడం అంటే తెలంగాణ ప్రజల ఆత్మగౌరవంపై దాడి చేసినట్టేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి ఘటనలు ప్రజాస్వామ్యానికి మచ్చతెచ్చేవని పేర్కొన్నారు.తెలంగాణ గౌరవాన్ని దెబ్బతీసే ప్రయత్నాలను ప్రజలు ఎప్పటికీ సహించరని హెచ్చరిస్తూ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## వాహనాలు తనిఖీ చేసిన పోలీసులు.

**కాల్వ శ్రీరాంపూర్ ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి)**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని. గంగారం. పెగడపల్లి . తదితర గ్రామాల్లో వాహనాలను. ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో. శనివారం రోజున ఆకస్మిక తనిఖీ చేశారు. లైసెన్స్ . హెల్మెట్. లేకుండా . తాగి వాహనాలను నడపరాదని సూచించారు. అందుకు భారీ జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఆనంద్. పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## సేగ్రిగేషన్ షెడ్ నిర్వహణపై నిర్లక్ష్యం వహించొద్దు

**- సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు**

**రామగిరి, ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి) :**



సేగ్రిగేషన్ షెడ్ నిర్వహణపై నిర్లక్ష్యం వహించొద్దని రత్నాపూర్ గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అన్నారు. మండలంలోని రత్నాపూర్ గ్రామంలో స్వచ్ఛత, వ్యర్థాల నిర్వహణను మరింత పకడ్బందీగా అమలు చేయాలనే లక్ష్యంతో సేగ్రిగేషన్ షెడ్ పనులను శనివారం సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు పరిశీలించారు. గ్రామంలో రోజువారీగా సేకరించే చెత్తను శాస్త్రీయ విధానంలో వర్గీకరించి, సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరాన్ని గ్రామ పంచాయతీ సిబ్బందికి స్పష్టంగా సూచించారు. సేగ్రిగేషన్ షెడ్‌లో తడి, పొడి చెత్తను వేర్వేరుగా విభజించడం, ప్లాస్టిక్ వ్యర్థాలు, రీసైకిల్ చేయదగిన పదార్థాలను ప్రత్యేకంగా నిల్వ చేయడం వంటి ప్రక్రియలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. చెత్త నిర్వహణలో నిర్లక్ష్యం ఉంటే గ్రామంలో ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అదేవిధంగా, వైకుంఠధామం పరిసర ప్రాంతాలను కూడా ఆమె పరిశీలించారు. రోడ్డు పక్కన పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని వెంటనే తొలగించడంతో పాటు, ప్రజలకు అసౌకర్యం కలిగించేలా ఉన్న చెట్ల కొమ్మలను కొట్టివేయించారు. ప్రమాదకర పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. గ్రామంలో శాశ్వతంగా పరిశుభ్రతను కొనసాగించాలంటే ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా తెలిపారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా, సేగ్రిగేషన్ విధానాన్ని పాటించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గ్రామ పంచాయతీ తరఫున అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని, శుభ్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు.

## గ్రీన్ బర్త్ డే ఛాలెంజ్‌కు సర్పంచ్ పిలుపు

**- పుట్టినరోజుకు మొక్క నాటండి**

**కథలాపూర్, ఏప్రిల్ 4(ప్రజాజ్యోతి):**

ఇప్పపల్లి పర్యావరణ పరిరక్షణకు సర్పంచ్ ముందడుగు వేస్తూ గ్రామ యువకులకు "గ్రీన్ బర్త్ డే ఛాలెంజ్"ను పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు తమ పుట్టినరోజు సందర్భంగా కనీసం ఒక మొక్క నాటి గ్రామాన్ని హరితంగా మార్చాలని సర్పంచ్ సంఘ నవీన్ యువతకు పిలుపునిచ్చారు. కేక్ కటింగ్‌కు బదులుగా మొక్కలు నాటడం ద్వారా ప్రకృతితో అనుబంధం పెంపొందుతుందని శనివారం ఫ్లెక్సీ ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో ఆక్సిజన్ స్థాయిలు పెరిగి, ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని యువకులు పేర్కొన్నారు. హరిత ఇప్పపల్లి లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ఈ గ్రీన్ బర్త్ డే ఛాలెంజ్‌లో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా సర్పంచ్ నవీన్, గ్రామ యువత కోరుతున్నారు.




# గంజాయి మొక్కలు పెంచుతున్న వ్యక్తి అరెస్టు

**- ఐదు మొక్కలు స్వాధీనం**

**సుల్తానాబాద్, ఏప్రిల్ 4:( ప్రజా జ్యోతి)**



మండల పరిధిలోని ఆరేపల్లి గ్రామ శివారులో గంజాయి మొక్కలు పెంచుతున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసి ఐదు మొక్కలను స్వాధీనం చేసుకున్నారు.

పోలీసుల వివరాల ప్రకారం... ఆరేపల్లి గ్రామ శివారులో ఉన్న సాయిరాం బ్రిక్స్ వద్ద ఒక వ్యక్తి గంజాయి మొక్కలు పెంచుతున్నాడన్న విశ్వసనీయ సమాచారం అందడంతో శనివారం సుల్తానాబాద్ ఎస్ఐ తన సిబ్బంది, మండల వ్యవసాయాధికారి పైడితల్లి తో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.

ఈ తనిఖీల్లో గంజాయి మొక్కలను పెంచుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతను ఒడిశా రాష్ట్రానికి చెందిన సుకల్చరబోయి అని, సుమారు ఐదు నెలల క్రితం సాయిరాం బ్రిక్స్‌లో పనికి వచ్చాడని తెలిసింది. గంజాయి సేవించే అలవాటు ఉండడంతో తనతో తీసుకొచ్చిన గింజలను నాటి మొక్కలను పెంచినట్లు పోలీసులు వెల్లడించారు.

పోలీసులు ఐదు గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకుని, వాటి విలువ సుమారు రూ. 50 వేల వరకు ఉంటుందని అంచనా వేశారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

గంజాయి వంటి మాదక ద్రవ్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇలాంటి కార్యకలాపాలపై సమాచారం అందించాలని పోలీసులు ప్రజలకు సూచించారు.

# తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 4( ప్రజాజ్యోతి )**




జిల్లాలో వేసవికాలం నేపథ్యంలో గ్రామాలు మున్సిపాలిటీల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. శనివారం సాయంత్రం జిల్లాలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు, అధికారులు,

మిషన్ భగీరథ, రూరల్ వాటర్ సప్లయ్ విభాగం అధికారులు, డిఈలు, ఈ ఈ లు , ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ జిల్లాలో తాగునీటి సరఫరాకు సంబంధించిన రిజర్వాయర్లలో నీటిమట్టం తగ్గకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. పైపులైన్లలో లీకేజీలు లేకుండా ముందస్తు మరమ్మతులు చేపట్టాలని సూచించారు. మిషన్ భగీరథ నీరు ప్రతి ఇంటికి సకాలంలో చేరేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. తాగునీటి సరఫరా కోసం సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని, విద్యుత్ అంతరాయం లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని పైపులైన్ల లీకేజీలు లేకుండా పర్యవేక్షించాలని సూచించారు. తాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్తగా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వేసవి కాలంలో నీటి సరఫరా విషయంలో ఎలాంటి సమస్య ఏర్పడకుండా చూడాలని అధికారులకు సూచించారు. ప్రజలు రద్దీగా ఉండే ప్రాంతాల్లో విస్తృతంగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.. జిల్లాలో ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. మండలాలు గ్రామాల వారీగా ఏమైనా తాగునీటి సమస్యలు తలెత్తుతున్నాయా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అత్యవసర పరిస్థితుల్లో నీటి సరఫరా కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామాలు మున్సిపాలిటీలో పైపులైన్ల పనితీరు మోటార్ల పనితీరు ఎప్పటికప్పుడు పరిశీలించాలని పేర్కొన్నారు. ఎక్కడైనా తాగునీటి సరఫరాకు సంబంధించిన మరమ్మతు పనులు ఉంటే వెంటనే చేపట్టాలని సూచించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే లక్ష్మీ కిరణ్

ఆర్డీవోలు కే మహేశ్వర్ రమేష్ బాబు జిల్లా ఉన్నతాధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకే నాకాబందీ

**- కల్వచర్లలో ఆకస్మిక వాహన తనిఖీలు**

**రామగిరి, ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి) :**

నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ లక్ష్యంగా రామగిరి పోలీసులు విస్తృతంగా ముందస్తు చర్యలు చేపట్టారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కల్వచర్ల గ్రామ పరిసర ప్రాంతాల్లో నాకాబందీ నిర్వహించి ఆకస్మిక వాహన తనిఖీలు చేపట్టారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి సూచనలతో, ఏసీపీ ఎం.రమేష్ పర్యవేక్షణలో రామగిరి ఎస్సై తాడవేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు నిర్వహించినట్లు రామగిరి పోలీసులు పత్రిక ప్రకటనను విడుదల చేశారు. ఈ నాకాబందీ ప్రధాన ఉద్దేశ్యం అక్రమ రవాణా, నిషేధిత పదార్థాల తరలింపు, అనుమానితుల కదలికలను అడ్డుకోవడం, దొంగతనాలు వంటి ఇతర నేరాలను ముందుగానే నియంత్రించడం, ముఖ్యంగా గంజాయి, మత్తు పదార్థాల అక్రమ రవాణా కార్యకలాపాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. తనిఖీల సమయంలో అనుమానాస్పద వాహనాలను ఆపి తనిఖీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, ఫిట్నెస్, పొల్యూషన్ వంటి పత్రాలను పరిశీలించి, డ్రంక్ అండ్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా ప్రయాణం వంటి ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి జరిమానాలు విధించినట్లు తెలిపారు. అదేవిధంగా, వాహనదారుల వ్యక్తిగత వివరాలు, వారు వెళ్లే ప్రదేశాల సమాచారం సేకరించడం ద్వారా అనుమానాస్పద కదలికలను



గుర్తించే ప్రయత్నం చేస్తూ, రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తూ ప్రయాణికులను అప్రమత్తం చేసినట్లు తెలిపారు. కాగా నాకాబందీ చర్యలు కొనసాగుతూనే ఉంటాయని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించి, అనుమానాస్పద కార్యకలాపాలపై సమాచారం అందించాలని సూచించారు.

## కనకదుర్గమ్మ ఆలయానికి దారి హద్దుల నకలు కోరుతూ గ్రామస్థుల వినతి

**రాయికల్, ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి)**

రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలోని గుట్టపై ఉన్న కనకదుర్గాదేవి ఆలయానికి దారి చూపాలని గ్రామస్థులు గత సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఇందుకు సంబంధించి దరఖాస్తు సమర్పించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సహాయ సంచాలకులు, భూమి కొలతలు మరియు రికార్డుల శాఖకు చెందిన జగిత్యాల జిల్లా అధికారులు గ్రామానికి చేరుకుని రెండు రోజుల పాటు డిజిటల్ పరికరాలతో భూముల సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో ఆలయానికి సంబంధించిన భూమి సరిహద్దులను నిర్ణయించారు. ఈ నేపథ్యంలో, సర్వే ప్రకారం ఉన్న భూమి సరిహద్దుల నక్షా మరియు భూమి కొలతల మ్యాప్‌ను తమకు అందజేయాలని గ్రామస్థులు కోరుతూ ఈరోజు జగిత్యాల కలెక్టర్ సముదాయంలో ఉన్న సహాయ సంచాలకులు (భూమి కొలతలు మరియు రికార్డులు) అధికారికి వినతిపత్రం సమర్పించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు అనుమల్ల రమబుస, గంగా మల్లయ్య, తొగిటి నవీన్, భూపల్లి పరమేష్, బతిని శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే గ్రామ



నాయకులు అనుమల్ల సత్యనారాయణ, మ్యాదరి మల్లయ్య, కొల్ల కృష్ణ రెడ్డి, పాలడుగు లింగారెడ్డి తదితరులు హాజరయ్యారు.

# రైతులకు నష్ట పరిహారం లేకపోవడం దురదృష్టకరం

**: రాయికల్‌లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి ధ్వజం**

**రాయికల్,ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి)**

ప్రకృతి వైపరీత్యాల కారణంగా మొక్కజొన్న,మామిడి పంటలు కోత దశలోనే నష్టపోవడం చాలా దురదృష్టకరమని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రాయికల్ మండల కేంద్రంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత సంవత్సరం గానీ, ఈ సంవత్సరం గానీ పంట నష్టపరిహారం అందించేలా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. పంటల బీమా పథకం అమల్లో ఉంటే రైతులకు కొంతమేర ఉపశమనం లభించేదని అన్నారు. కానీ ప్రస్తుతం రైతులు బీమా కంపెనీల నుంచి కూడా ఎలాంటి పరిహారం పొందలేకపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంటల బీమా పథకాన్ని విధానాల్లో పొందుపరచినా, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దానిపై స్పష్టత ఇవ్వలేదని విమర్శించారు. ప్రభుత్వపరంగా పరిహారం లేకపోవడం రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు.




రైతు భరోసా పథకంపై మాట్లాడుతూ, ప్రస్తుతం ఎకరానికి రూ.6000 మాత్రమే ఇవ్వడం సరిపోదని, పెద్ద ఎత్తున భూములు కలిగిన రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని పేర్కొన్నారు. గతంలో ఉన్న విధంగా ఎకరాల పరిమితి లేకుండా ప్రతి ఎకరానికి రూ.6000 చొప్పున రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

మొక్కజొన్న పంట విషయంలో రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటున్నారని చెప్పారు. మద్దతు ధర రూ.2400 ఉండగా, మార్కెట్‌లో రూ.1800కే కొనుగోలు జరుగుతుందని, దళారులు లాభపడుతున్నారని విమర్శించారు. రాయికల్ మార్కెట్‌లో మొక్కజొన్న నిల్వలు పెరిగినా ఇప్పటివరకు కొనుగోలు కేంద్రం ప్రారంభం కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇబ్రహీంపట్నంలో కొనుగోలు కేంద్రం ప్రారంభించినట్లు ప్రకటించినా, అక్కడ కూడా తూకం ప్రక్రియ ప్రారంభం కాలేదని తెలిపారు. మల్లాపూర్ ప్రాంత రైతులు కూడా రాయికల్‌కు పంట తీసుకువస్తుండటంతో పరిస్థితి మరింత క్లిష్టంగా మారిందన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.20,000 పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే రైతు బీమా పథకాన్ని కొనసాగించాలని, భూమి లేని వారికి ఇందిరమ్మ కుటుంబ సమగ్ర బీమా పథకాన్ని అమలు చేయాలని సూచించారు. పంటలు పూర్తిగా చేతికి రావాలంటే ఏప్రిల్ 15 వరకు ఎస్సారెస్పీ ద్వారా నీటి సరఫరా కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతు సంక్షేమం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## చెట్లు నరికి డబ్బులు స్వాహా..



**కొడిమ్యాల, ఏప్రిల్ 04,(ప్రజాజ్యోతి):**

మండలం తిప్పాయిపల్లి గ్రామ సర్పంచ్ ల్యాగల రాజేశం అధికార దుర్వినియోగానికి పాల్పడిన ఘటన వెలుగులోకి వచ్చింది. గ్రామంలోని నల్లగొండ రోడ్డునుంచి గంగిశెట్టి ఆంజనేయులు షెడ్డు దారి వరకు ఉన్న చెట్లను ఎలాంటి అనుమతులు లేకుండా నరికి విక్రయించినట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ చెట్ల విక్రయం ద్వారా వచ్చిన సుమారు రూ.20 వేల రూపాయలను గ్రామ నిధిగా జమ చేయకుండా స్వంత అవసరాలకు వినియోగించినట్లు ఆరోపణలు ఉన్నాయి. గురువారం జరిగిన గ్రామ సభలో ఈ విషయంపై గ్రామ ప్రజలు ప్రశ్నించగా, చెట్లను అమ్మిన విషయం, డబ్బులు జమ చేయని విషయాన్ని సర్పంచ్ స్వయంగా ఒప్పుకున్నట్లు సమాచారం. చెట్ల సంరక్షణకు ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్న సమయంలో ప్రజాప్రతినిధి ఇలాంటి చర్యలకు పాల్పడటం విమర్శలకు దారి తీసింది. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు, ప్రకృతి ప్రేమికులు డిమాండ్ చేస్తున్నారు.

## అతివేగంతో యువకుడు దుర్మరణం

**రాయికల్, ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి)**

జాతరకు వెళ్లిన యువకుడు తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటన వెలుగుచూసింది. వివరాల్లోకి వెళితే... లింగంపేట గ్రామానికి చెందిన సిరికొండ గంగు తన కుమారుడు సిరికొండ చంద్రశేఖర్ (25)తో కలిసి తాట్లవాయి గ్రామంలోని రాముల వారి జాతరకు వెళ్లారు. అనంతరం లింగంపేటకు చేరుకున్న తర్వాత చంద్రశేఖర్ మళ్లీ జాతరకు వెళ్తానని చెప్పి బయలుదేరాడు. జాతర ముగించుకుని అదే రోజు రాత్రి సుమారు 11 గంటల సమయంలో తిరుగు ప్రయాణంలో అయోధ్య వద్ద అతను ప్రయాణిస్తున్న బైక్‌కు పెట్రోలు అయిపోయింది. దీంతో తన స్నేహితుడు చరణ్ ఇంటి వద్ద బైక్ ఉంచి, చరణ్‌కు చెందిన ఞా 01 జుఖీ 5400 నంబరు గల బుల్లెట్ బైక్‌ను తీసుకుని లింగంపేటకు బయలుదేరాడు. ఈ క్రమంలో సింగరావుపేట శివారు ప్రాంతంలో అతివేగంగా, అజాగ్రత్తగా వాహనం నడుపుతూ మలుపు వద్ద చెట్టును ఢీకొన్నాడు. ప్రమాదంలో చంద్రశేఖర్ తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తల్లి సిరికొండ గంగు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన సుధీర్ రావు తెలిపారు.

## రన్ ఫర్ జీసస్ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్

**మంథని, ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి):**



మంథని మున్సిపల్ పరిధిలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులతో కలసి జెండా ఊపి శనివారం ప్రారంబించారు. పాత పెట్రోల్ పంప్ నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమం ప్రధాన రహదారుల మీదుగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు ఏసుక్రీస్తు ప్రేమ సహనం త్యాగం ప్రతి ఒక్కరికి ఆదర్శం అని చాటి చెబుతూ ప్రతి ఒకరు ఒక్కరు ప్రేమ సహనం తో ఉండాలని కోరారు. అనంతరం ఎరుకలగూడెంలోని బెతేల్ గోస్పెల్ ప్రేయర్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సన్ రైజ్ హాస్పిటల్ యజమాన్యం సహకారంతో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించగా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ లీగల్ అడ్వైజర్, ప్రముఖ న్యాయవాది చందుపట్ల రమణ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఏ మెంబెర్ మంథని సురేష్, విద్యుత్ మండలి సలహాదారులు కాచె శశిభూషన్, మాజీ ఏఎంసీ అజీమ్ ఖాన్ , మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రసాద్, కౌన్సిలర్లు ఎల్లంకి వంశీ మాట్లాడుతూ మన భారతదేశంలో శాంతి సమాధానాలు ఉన్నాయని గుడ్ ఫ్రైడే సందర్భంగా వారు క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మేము ఇలాంటి కార్యక్రమాలు చేస్తే సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ అరెల్లి కిరణ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు జంబోజు సమ్మయ్య,ఎరుకల రమేష్, మంథని నియోజక వర్గ ఎంసిపిఎఫ్ గౌరవ అధ్యక్షుడు అయితు ఎలీషా, అధ్యక్షుడు ఐదు దేవిడ్ ,వైస్ ప్రెసిడెంట్ జయరాజ్, సెక్రెటరీ అశోక్ కన్నూరి, జాయింట్ సెక్రెటరీ జోషి, ట్రెజరర్ దైవ కృపాకర్, ఐతు లూక, ఐతు దయాకర్, మెడగోని వెంకటేష్ గౌడ్, ఐ కేర్ హాస్పిటల్ డాక్టర్ సతీష్ కుమార్, రంజితకుమార్ తో పాటు పది మండలాల పాస్టర్స్ , సన్ రైజ్ హాస్పిటల్ డాక్టర్స్ రమణి, దేవా, శ్రీను, ఇన్చార్జ్ సతీష్, తిరుపతి, సిబ్బంది అధిక సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు. మెగా ఉచిత వైద్య శిబిరం లో మందులు ఉచితంగా పంపిణి చేసి సహకరించిన సన్ రైజ్ హాస్పిటల్ యజమాన్యం కు క్రైస్తవులు కృతజ్ఞతలు తెలిపారు.

## దేశీయ పర్యాటక వ్యయం పై సర్వే

**మంథని, ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి):**

మంథని మండలం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలో శనివారం దేశీయ పర్యాటక వ్యయం పై జాతీయ గణాంక శాఖ అధికారులు ఇంటింటికి సర్వే నిర్వహించారు. గృహ సర్వే తో ప్రజా రవాణా వినియోగంపై పూర్తి సమాచారం ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్, కార్యదర్శి మధుకర్ గ్రామస్తులు పాల్గొన్నారు

## పెద్దపల్లి వ్యాప్తంగా పోలీసుల విస్తృత తనిఖీలు

**పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి;**




పెద్దపల్లి మండలంలోని పలు గ్రామాల శివారుల్లో పెద్దపల్లి రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో శనివారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. రూరల్ ఎస్ఐ మల్లేష్ నేతృత్వంలో జరిగిన ఈ తనిఖీల్లో ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. రహదారులపై సంచరిస్తున్న అనుమానిత వ్యక్తులను నిలిపివేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మల్లేష్ మాట్లాడుతూ గ్రామాల్లో జరుగుతున్న దొంగతనాలను అరికట్టేందుకు పోలీసులు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై ప్రత్యేక దృష్టి పెట్టి తనిఖీలు చేపట్టినట్లు చెప్పారు. వాహనాల ధ్రువపత్రాలను కూడా పరిశీలించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్వేతతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఒడ్డెలింగాపూర్‌లో హెచ్ పీ.వి వ్యాక్సినేషన్ కార్యక్రమానికి శ్రీకారం

**రాయికల్, ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి)**



రాయికల్ మండలంలోని ఒడ్డెలింగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణకు ఉపయోగపడే హెచ్‌పీవీ (హెచ్.పీ.వి) వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని వైద్యాధికారి డాక్టర్ కస్తూరి సతీష్ కుమార్ సమక్షంలో సర్పంచ్ నాగుల మానష సాయిరాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,14 నుంచి 15 సంవత్సరాల లోపు ఉన్న బాలికలు అందరూ ఈ వ్యాక్సిన్‌ను తీసుకొని గర్భాశయ ముఖ క్యాన్సర్ నుంచి రక్షణ పొందాలని కోరారు. ప్రారంభ దినాన నాలుగు బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ అందించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఇల్లేందుల శ్రీనివాస్, నర్సింగ్ అధికారులు మౌనిక, సుమలత, ఫార్మసీ ఆఫీసర్ దీపిక, ల్యాబ్ టెక్నీషియన్ రాజమణి, ఏఎన్ఎం భాగ్యలక్ష్మి, పంచాయతీ సెక్రటరీ సాయి, ప్రజా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం

**కోరుట్ల మార్చి 03 ప్రజాజ్యోతి**



జగిత్యాల జిల్లా కోరుట్ల మండల పరిధిలోని మోహన్‌రావుపేట శివారులో ఈరోజు రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. వివరాల్లోకి వెళ్తే... కోరుట్ల నుంచి జగిత్యాల వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనం, రహదారిపై ఆగి ఉన్న లారీని ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. రాత్రి వేళ కావడం, అలాగే రహదారిపై సరైన హెచ్చరిక సూచనలు లేకపోవడం ప్రమాదానికి కారణమై ఉండవచ్చని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనలో ద్విచక్ర వాహనం నడుపుతున్న వ్యక్తి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. వెనుక కూర్చున్న వ్యక్తి తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. సమాచారం అందుకున్న స్థానికులు వెంటనే అతన్ని జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయితే గాయపడిన వ్యక్తి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ప్రస్తుతం అతనికి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో విషాద వాతావరణం నెలకొంది. మృతుడి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

**– స్థానికుల ఆవేదన**

ఈ రహదారిపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, ముఖ్యంగా రాత్రి సమయంలో లైటింగ్ సదుపాయం లేకపోవడం, రోడ్డు మీద ఆగి ఉన్న వాహనాలకు హెచ్చరిక బోర్డులు లేకపోవడం వల్ల ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## జగ్జీవన్ రామ్ విగ్రహం ధ్వంసం...
## దుండగులను శిక్షించాలని డిమాండ్




**కథలాపూర్, ఏప్రిల్ 4(ప్రజాజ్యోతి):**

కథలాపూర్ మండలం బొమ్మెన గ్రామంలో సామాజిక నేత బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ధ్వంసం చేయడం తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది. ఇటీవల గ్రామంలోని సర్వే నంబర్ 59లో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని రాత్రికి రాత్రే గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేయడంతో మాదిగ సంఘం సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై మాదిగ సంఘం సభ్యులు మాట్లాడుతూ, ఇది సమాజ గౌరవాన్ని దెబ్బతీసే చర్య అని పేర్కొన్నారు. విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని తక్షణమే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం ఎమ్మార్వో కార్యాలయానికి దండుగా కదిలి వచ్చారు. దీంతో పోలీసులు రంగంలోకి దిగారు. జగ్జీవన్ రామ్ జయంతి సమీపిస్తున్న నేపథ్యంలో, విగ్రహాన్ని పునఃస్థాపించి గౌరవాన్ని కాపాడాలని లేనిపక్షంలో తామే ముందుకు వచ్చి విగ్రహాన్ని మళ్లీ ఏర్పాటు చేసి జయంతి కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

గ్రామంలో ఇప్పటికే 144 సెక్షన్ అమల్లో ఉండగా, పోలీసులు బందోబస్తు పెంచి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. కార్యక్రమంలో మాదిగ యువజన సంఘం నాయకులు అధ్యక్షుడు బాలే తరుణ్, ఉపాధ్యక్షులు బాలే నరహరి, మండల అధ్యక్షుడు బాలే శోభన్ బాబు, గ్రామ అద్యక్షుడు బాలే నారాయణ, జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు పొడేటి అర్జున్, బాలే నీలకంఠం, బాలే మహేష్, గంగాధర్, శ్రీహరి, తూర్తి గణేష్, తుర్తి పున్నమయ్య, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విలేకరి తండ్రిని
## పరామర్శించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**బీర్ పూర్, ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి):**

జగిత్యాల పట్టణంలోని ఆరోగ్య హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న తుంగూరు గ్రామానికి చెందిన వార్తాపత్రిక విలేకరి అడేపు వెంకటేష్ తండ్రి ఆడేపు మల్లయ్యను జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ శనివారం పరామర్శించారు. ఇటీవల మల్లయ్యకు కిడ్నీ సర్జరీ జరగడంతో, విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆస్పత్రికి చేరుకుని ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. శస్త్రచికిత్స అనంతరం కోలుకుంటున్న తీరును వైద్యులను అడిగి విచారించారు. ధైర్యంగా ఉండాలని, త్వరలోనే పూర్తి ఆరోగ్యంతో ఇంటికి చేరుకుంటారని మల్లయ్య కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. అనంతరం అదే ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జగిత్యాల పట్టణానికి చెందిన పలువురు రోగులను కూడా ఎమ్మెల్యే పలకరించి, వారికి అందుతున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. మెరుగైన వైద్యం అందించాలని ఈ సందర్భంగా హాస్పిటల్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు



మరియు కార్యకర్తలు ఉన్నారు.

## అలరించిన ఆల్ ఫోర్స్ గ్లిట్జ్ వేడుకలు

**సుల్తానాబాద్, ఏప్రిల్ 4: (ప్రజా జ్యోతి)**

స్థానిక ఆల్ ఫోర్స్ పాఠశాలలో శనివారం నిర్వహించిన 'గ్లిట్జ్' వార్షికోత్సవ వేడుకలు కనువిందుగా జరిగాయి. విద్యార్థుల ప్రతిభా ప్రదర్శనలతో సభావేదిక కళకళలాడింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు హాజరై దీపప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ ప్రతిభ చాటాలని సూచించారు. భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలంటే క్రమశిక్షణ, కృషి అత్యంత కీలకమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని కోరారు. ఆల్ ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమగ్ర విద్యాభివృద్ధికి సంస్థ కట్టుబడి ఉందన్నారు.




ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ బిరుదు రాధాకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాశ్‌రావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, నాటికలు, సంగీత ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. సంప్రదాయ, ఆధునిక అంశాల సమ్మేళనంగా సాగిన ఈ ప్రదర్శనలు హాజరైన వారిని అలరించాయి. విద్యార్థుల ప్రతిభపై అతిథులు ప్రశంసలు కురిపించారు.

## బీర్ పూర్ ప్రగతి పథంలో మరో ముందడుగు..!

**బీర్ పూర్, ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి):**

గ్రామ అభివృద్ధిలో బీర్ పూర్ పంచాయతీ మరో కీలక మైలురాయిని అధిగమించింది. జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ ప్రత్యేక చొరవ మరియు సహకారంతో, గ్రామంలోని 10వ వార్డు ప్రజల దశాబ్దాల కల సాకారమైంది. శనివారం 10వ వార్డులో నూతనంగా మంజూరైన సి.సి. రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ ఎలమట్ల హరీష్ శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ప్రారంభించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. "ప్రజల కష్టాలను గుర్తించి, ఎమ్మెల్యే సహకారంతో నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించడం సంతోషంగా ఉంది. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనే మా మొదటి ప్రాధాన్యత. వార్డు సభ్యులు మరియు గ్రామస్తుల సహకారంతో బీర్ పూర్ ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం" అని పేర్కొన్నారు.

అభివృద్ధే లక్ష్యం – ప్రజా సంక్షేమమే మార్గం! ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ముఖ్యాధారిత నేతలు మరియు స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.



## తుంగూర్ గ్రామంలో ఎంపీ నిధులతో సీసీ రోడ్డు పనుల ప్రారంభం



**బీర్ పూర్, ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి):**

బీర్ పూర్ మండలం తుంగూర్ గ్రామంలో అభివృద్ధి పనులు వేగవంతమయ్యాయి. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కేటాయించిన ఎంపీ ల్యాండ్ నిధులు 3 లక్షల రూపాయలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను శనివారం స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తుంగూర్ సర్పంచ్ రాజా గోపాల్ రావు, బీజేపీ మండల అధ్యక్షులు ఆడెపు నర్సయ్య మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి ఎంపీ అరవింద్ ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నారని, తద్వారా ప్రజల రవాణా ఇబ్బందులు తొలగుతాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కందేనకుంట సర్పంచ్ కోమిరే నర్సయ్య, కోమన్ పల్లి సర్పంచ్ సిపతి స్వాతి రమేష్, మండల ఉపాధ్యక్షులు గర్షకుర్తి రమేష్, ప్రధాన కార్యదర్శి బండారి రవి, బూత్ అధ్యక్షులు ఉయ్యాలా స్వామి పాల్గొన్నారు. అలాగే ఉప సర్పంచ్ శీలం లింగన్న, వార్డు సభ్యులు బర్ల శ్రీను, బండారి తిరుపతి, మ్యాడా శ్రీను, దోసారపు బుచ్చన్న, లక్కకుల వెంకటేష్, కంది విజయ్, కంది నరేష్, కోమల్ల గంగన్న, ఆడెపు అజయ్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.